A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 181 శుక్రవారం 02 ఫిబ్రవరీ 2024 పేజీలు 4. వేల :4 /


# శ్రీశైల మల్లన్న సేవలో నారా లోకేష్ దంపతులు



శ్రీశైలం, ఫిబ్రవరి 01, ఆంధ్ర ప్రగతి జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో గురువారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దంపతులు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా సుండిపెంట చేరుకున్న లోకేష్ దంపతులు రోడ్డు మార్గం ద్వారా సాక్షి గణపతి ఆలయం చేరుకుని అక్కడ సాక్షి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం శ్రీశైలం చేరుకున్నారు. శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు వచ్చిన లోకేష్ దంపతులకు శ్రీశైల దేవస్థానం అధికారులు, అర్చకులు, వేదపండితులు సాంప్రదాయబద్ధంగా ఘనంగా స్వాగతం పలికారు. తర్వాత లోకేష్ కుటుంబ సభ్యులు శ్రీ స్వామి అమ్మవార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో లోకేష్ కుటుంబ సభ్యులకు అర్చకులు, వేదపండితులు వేదఆశీర్వచనం చేసి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు లోకేష్ కుటుంబ సభ్యులకు స్వామివారి శేష వస్త్రాలు, స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దంపతులు, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, నంద్యాల జిల్లా టిడిపి, జనసెన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలువురు పాల్గొన్నారు.

# ఏపీలో బిజెపి ఒంటరి గానే పోటీ చేస్తోందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 01:
ఏపీలో ఎన్నికల వేళ అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఏపీలో వైసీపీ సింగిల్ గా పోటీ చేస్తుంది. టీడీపీ, జనసేన పొత్తుతో ఎన్నికల బరిలోకి దిగుతున్నాయి.అటు కాంగ్రెస్ షర్మిలకు పార్టీ పగ్గాలు అప్పగించి కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. దీంతో, ఇప్పుడు బీజేపీ అలర్ట్ అయింది. పొత్తుల పైన తేల్చకుండానే తమ కార్యాచరణ మొదలు పెట్టింది. పార్టీ అభ్యర్దుల ఎంపిక పైన కసరత్తు ప్రారంభించింది. 25 పార్లమెంట్ స్థానాల్లో పోటీకి సిద్దమవుతోంది.ఒంటరి పోరు దిశగా: ఏపీలో బీజేపీ దాదాపు ఒంటరి పోరుకే నిర్ణయించినట్లు కనిపిస్తోంది. టీడీపీ, జనసేనతో బీజేపీ పొత్తు ఖాయమని కొంత కాలంగా ప్రచారం సాగుతోంది. కానీ, క్షేత్ర స్థాయిలో పరిణామాలు భిన్నంగా ఉన్నాయి. ఢిల్లీ నేతల సూచనల మేరకు రాష్ట్ర నాయకత్వం కార్యాచరణ ప్రారంభించింది. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాల్లోనూ పోటీ చేసేందుకు సిద్ధమవుతోంది.
ఎన్నికల సన్నద్ధతలో భాగంగా గురువారం ఒకే రోజున రాష్ట్రవ్యాప్తంగా 25 లోక్‌సభ స్థానాల పరిధిలో పార్టీ ఎన్నికల కార్యాలయాలను ప్రారంభించింది. బీజేపీకీ 'రాష్ట్రంలో ఒక్క అవకాశం – కేంద్రంలో మరో విడత' నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం మొదలు పెట్టింది. ఇదే సమయంలో పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్దుల ఎంపిక కసరత్తు ప్రారంభించింది.అభ్యర్దుల ఎంపిక: 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ నియోజకవర్గాలకు 2,438 మంది దరఖాస్తు చేసుకున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల జాతీయ పార్టీ సహ సంఘటన కార్యదర్శి శివప్రకాష్‌తో జరిగిన రాష్ట్ర ముఖ్యనేతల భేటీలో లోక్‌సభ స్థానాల్లో పోటీకి అవకాశం ఉన్న నాయకులు, పార్టీ బలాబలాలపై చర్చించారు.
రాజ్యసభ సభ్యులు జీవీఎల్, సీఎం రమేష్, మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, సత్యకుమార్, పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి తదితరులతో పాటు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్న పరిపూర్ణానంద స్వామి కూడా లోక్‌సభ బరిలో నిలిచేలా ప్రయత్నాలు చేసుకుంటున్నారు.



ముఖ్య నేతల రాక: ఫిబ్రవరి 4వ తేదీ తర్వాత పార్టీ అగ్రనేతలు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, జెపీ నడ్డా రాష్ట్రంలో పర్యటించనున్నారు. క్లస్టర్ల వారీగా ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. పలు జిల్లాల్లో ప్రాంతంలోని వివిధ రంగాల నిపుణులతో సమావేశమవుతారని పార్టీ వర్గాలు తెలిపారు.జాతీయ, రాష్ట్ర పార్టీ సులభంగా పర్యవేక్షించేలా ఐదేసి లోక్‌సభ నియోజకవర్గాలను ఒక క్లస్టర్‌గా విభజించి, 5 క్లస్టర్లు ఏర్పాటు చేశారు. దీంతో, బీజేపీ ఒంటరి పోరుకే సిద్ధమవుతున్నట్లు సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బీజేపీ పొత్తుకు ముందుకు రాకపోతే పవన్ నిర్ణయం ఏంటనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది. దీని ద్వారా బీజేపీకి దక్కే ఓట్లు ఎవరికి నష్టం చేస్తాయనే చర్చ ఆసక్తి కరంగా మారుతోంది.

## వైసీపీ ప్రభుత్వంలో ప్రజాధనమంతా

# సలహాదారుల పాలు..!

**-89మంది సలహాదారుల కోసం చేసిన ఖర్చు అక్షరాలా రూ.680 కోట్లు. -సజ్జల రామకృష్ణారెడ్డి కోసం పెట్టిన ఖర్చు రూ.140 కోట్ల.**

**-వీరి జీతభత్యాలు ఏ పద్దు కింద చెల్లిస్తున్నారో వెల్లడించాలి. -సలహాదారుల పేర్లయినా ముఖ్యమంత్రికి తెలుసా?**

**-ఏ అర్హతలతో ఆ పదవులు ఇచ్చారో వెల్లడించాలి. -ఎవరు ఏ సలహా ఇచ్చారో.. దానివల్ల ప్రజలకు కలిగిన మేలు ఏమిటో బయటపెట్టాలి?**

**-ప్రజలకు మేలు చేసే సలహాలు ఇద్దామనుకొన్నా వినే పరిస్థితి లేదని కొందరు సలహాదారులు రాజీనామా చేశారు.**

**-కేంద్ర మధ్యంతర బడ్జెట్ ను జనసేన పార్టీ స్వాగతిస్తుంది.**

**-జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడి.**

ఆంధ్ర ప్రగతి గుంటూరు ఫిబ్రవరి 01: వైసీపీ ప్రభుత్వం సలహాదారులకు పెట్టిన ఖర్చు అక్షరాలా రూ.680 కోట్లు. ఇందులో ప్రధాన సలహాదారుడు సజ్జల రామ కృష్ణారెడ్డి కోసం పెట్టిన ఖర్చే రూ.140 కోట్లు. ఇంత భారీగా ప్రజాధనాన్ని వెచ్చించి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ సలహాదారులు ఈ ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలు ఏమిటో, ఆ సలహాల వల్ల తీసుకున్న నిర్ణయాలు, వాటి వల్ల అందిన అభివృద్ధి ఫలాలు అసలు ఎవరికి ఎంత మొత్తం ఖర్చు చేశారో ప్రభుత్వం శాసనసభ సమావేశాల్లో సమాధానం చెప్పాల'ని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు. సుమారుగా 89 మంది సలహాదారులు ఉన్నారు. ఈ ముఖ్యమంత్రికి తన ప్రభుత్వంలో సలహాదారులు ఎంత మంది ఉన్నారో, వారి పేర్లేమితో ముఖ్యమంత్రికి కూడా తెలియదన్నారు. అసలు ఈ సలహాదారుల వివరాలను ప్రభుత్వం అత్యంత రహస్యంగా ఎందుకు ఉంచుతుందో కూడా బయటపెట్టాలని కోరారు. గురువారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఇబ్బడి ముబ్బడిగా, ఏ అర్హత లేకున్నా వైసీపీ ప్రభుత్వం నియమించిన సలహాదారుల విషయంలో ప్రభుత్వం మొదట్లోనే కేసును ఎదుర్కొంది. సలహాదారుల సంఖ్య చూసి జిల్లా కలెక్టర్లకు కూడా సలహాదారులను నియమిస్తారేమో అని గౌరవ హైకోర్టు ఆశ్చర్యపోయింది. సలహాదారులు కూడా ప్రజాసేవకు నియమితులైనవారే అనీ, అంతా తగిన అర్హతలు ఉన్నవారినే నియమించామని కూడా తెలియజేసింది. ప్రభుత్వం ఆయా శాఖలవారీగా ఏ నిర్ణయం తీసుకున్నా, సలహాదారులను అడిగే తీసుకుంటున్నామని తెలిపింది. ప్రభుత్వం వారి వివరాలను మాత్రం బయటపెట్టలేదన్నారు.
సలహాదారులు సైతం ముఖ్యమంత్రిని, ప్రభుత్వ అధికారులను కలవలేని దౌర్భగ్య పరిస్థితి ఉంది. దీంతోనే వైసీపీ నియమించిన సలహాదారుల్లో కొందరు రాజీపడలేని వ్యక్తులు ఉన్నారు. వారు రాజీనామా చేసి వెళ్లిపోయారు. సుభాష్ గార్గ్, రామచంద్రమూర్తి, జుల్ఫీ లాంటి వారు ఈ ప్రభుత్వంలో తమ సలహాలు ఎవరూ వినేవారే లేరని తెలుసుకొని వెళ్లిపోయారు. అయితే వైసీపీ ప్రభుత్వంలో తమ అనుకున్న వారి కోసం వేతనాలు, వారి ఖర్చులు, ఇతర సిబ్బంది ఖర్చుల కోసం రూ.680 కోట్లు వెచ్చించారు. వీరి ఇచ్చిన సలహాలు ఏమిటో, దాని వల్ల తీసుకున్న పాలసీలు ఏమిటో ప్రజలకు తెలియ జేయాలన్నారు.
అసలు ఇప్పటికీ ఎంత మంది సలహాదారులున్నారు, వారికి నెలవారీ అవుతున్న ఖర్చులు, వారిచ్చిన సలహాలు, సూచనలపై ప్రజలకు ప్రభుత్వం శాసనసభ వేదికగా సమాధానం చెప్పాలి. 89 మంది సలహాదారుల్లో ముఖ్యమంత్రికి ఎంత మంది తెలుసో కూడా చెప్పాలి. హైకోర్టు కూడా ఇది అనవసర ఖర్చు, అవవసర హంగామా అని ప్రభుత్వ తీరును తప్పుపట్టింది. ప్రభుత్వంలో ఎంతో మెరికల్లాంటి అధికారులను, మంత్రులను ఉపయోగించుకోకుండా ప్రభుత్వం కావాలనే వారిని పక్కన పెట్టింది. సమాంతర పాలన తీసుకువచ్చేందుకు రూ.680 కోట్లు దానికి వెచ్చించడం అంటే మాటలు కాదు. దీనిపై సమగ్ర విచారణ జరగాలి. అసలేం జరిగిందో ప్రజలకు తెలియాలి. వీరికి ఏ పద్దు కింద జీతాలు, అలవెన్సులు, ఇతర ఖర్చులను చేశారో సమాధానం చెప్పాలి. ఒక ముఖ్య సలహాదారుకి రూ.140 కోట్లు ఖర్చు చేయడంలో ఆంతర్యం ఏమిటో కూడా ప్రజలకు తెలియాలి. ఐబీ సిలబస్ ద్వారా అద్భుతాలు జరిగిపోతున్నట్లు ప్రభుత్వం ప్రకటనలు ఇస్తోంది. ఇప్పటి వరకు సీబీఎస్ఈ సిలబస్ అంటూ ప్రకటనలు ఇచ్చిన ప్రభుత్వం ఐబీ సిలబస్ తో విద్యార్థుల దశ మారుస్తామంటూ ప్రకటనలు ఇస్తోంది. అసలు ఇది ఏ సలహాదారుడు ఇచ్చిన సలహానో ప్రభుత్వం బయటపెట్టాలి. ఐబీ సిలబస్ కు పెడుతున్న ఖర్చుపై గతంలోనే జనసేన పార్టీ నిజానిజాలను మీడియా ముఖంగా బయటపెట్టినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ఆ సిలబస్ వల్ల పెద్దగా ఒరిగేది లేకున్నా ప్రభుత్వం కావాలనే తొందరపెడుతూ సిలబస్ అమలు దిశగా ముందుకు వెళ్తోంది. దీనిలోని అసలు విషయాలు బయటకు రావాలన్నారు.
కేంద్రం తీసుకొచ్చిన మధ్యంతర బడ్జెట్ భావిభారతాన్ని ఆవిష్కృతం చేసింది. మహిళలు, రైతులు, యువతతో పాటు దేశంలోని మౌలిక వసతులపై దృష్టి పెట్టడం మంచి పరిణామం. యువత



ఆలోచనలకు స్టార్టప్ లుగా రూ.లక్ష కోట్ల కార్పస్ ఫండ్ ను 50 సంవత్సరాలు వడ్డీ లేని రుణాలుగా ఉపయోగించుకునేలా తీసుకున్న నిర్ణయం అభినందనీయం. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సైతం యువతను ప్రోత్సహించేలా రూ.10 లక్షల ఆర్థిక అండతో వారిని స్వయంశక్తి సాధకులుగా తీర్చిదిద్దాలనే ఆలోచన చేశారు. కేంద్ర ప్రభుత్వం సైతం యువతకు వెన్నుదన్నుగా నిలిచేలా నిర్ణయం తీసుకోవడం వల్ల యువశక్తికి మరింత బలం చేకూరుతుంది. మధ్య తరగతి వారికి ఇంటి కలను నెరవేర్చేలా కేంద్రం భరోసా ఇవ్వడం ఆహ్వానించదగింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 2 కోట్ల ఇళ్లను నిర్మిస్తామని చెప్పడం మంచి నిర్ణయం. సోలార్ రూఫ్ టాప్ లో భాగంగా 300 యూనిట్ల వరకు ఉచితంగా అందిస్తామని చెప్పడం మధ్యతరగతికి వరంగా చెప్పవచ్చు. అంత్యోదయ కార్డులకు రేషన్ సరఫరా నిర్ణయం 5 సంవత్సరాలకు పొడిగించడం పేదలకు ఎంతగానో తోడ్పాటునిస్తుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా మహిళలకు సాధికారత వస్తుంది. అలాగే పొదుపు సంఘాల్లోని మహిళలు సొంతంగా తమ కాళ్లపై తాము నిలబడేలా కేంద్రం చేస్తున్న ప్రయత్నం అభినందనీయం. పర్యాటకరంగం మీద కేంద్రం దృష్టి పెట్టింది. అత్యంత తీర ప్రాంతం ఉన్న ఆంధ్రా పర్యటక రంగం మీద దృష్టి పెడితే అత్యధిక నిధులు కేంద్రం నుంచి తీసుకొచ్చే వీలుంటుంది. దీనిద్వారా యువతకు ఉపాధి పెరుగుతుంది. మెట్రో ప్రాజెక్టులను ఇతర నగరాలకు విస్తరిస్తామని బడ్జెట్ లో చెప్పడంతో భవిష్యత్తు ఆశలను చిగురింపచేస్తుంది. విభజన చట్టంలో చెప్పిన విధంగా విశాఖ నగరానికీ, విజయవాడ %--% గుంటూరు %--% మంగళగిరి %--% తెనాలికి మెట్రో ఇస్తే ఇవి గ్రోత్ కారిడార్లుగా అభివృద్ధి చెందుతాయి. కేంద్రం తీసుకొచ్చిన మధ్యంతర బడ్జెట్ అన్ని రంగాలకు, వర్గాలకు మేలు చేసేలా ఉండటాన్ని జనసేన పార్టీ స్వాగతిస్తుందన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, పాలవలస యశస్వి, పార్టీ నేతలు గాదె వెంకటేశ్వరరావు, పోతిన వెంకట మహేష్, నేరేళ్ల సురేష్, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, పార్వతి నాయుడు, డాక్టర్ పి.గౌతం రాజ్, అక్కల రామ్మోహనరావు, బేతపూడి విజయ శేఖర్, తాతంశెట్టి నాగేంద్ర పాల్గొన్నారు.



# రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంకండి.

-సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లపై ప్రత్యేక నిఘా ఉంచి బందోబస్తు ఏర్పాటు చేసుకోండి.

-రాబోయే ఎన్నికలలో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా చట్ట పరిధిలో పని చేయాలి.

-ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.

-రాష్ట్ర డిజిపి కె.వి రాజేంద్రనాథ్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 01:
ఆంధ్రప్రదేశ్ డిజిపి కె.వి రాజేంద్రనాథ్ రెడ్డి డి ఐ జి నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం నందు కర్నూలు ,నంద్యాల ,అనంతపురం, సత్యసాయి ,కడప జిల్లాల ఎస్పీ లతో మరియు డి ఐ జి లు అమ్మిరెడ్డి ,సెంథిల్ కుమార్మొదలగు అదికారులతో రాబోయే ఎన్నికల గురించి తీసుకోవలసిన చర్యల గురించి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం నందు రాబోయే ఎన్నికలలో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా చట్ట పరిధిలో పని చేయాలని,ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని,మీ జిల్లాలలో సమస్యాత్మక ప్రాంతాలపై మరియు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లపై ప్రత్యక నిఘా ఉంచాలని,సమస్యాత్మక గ్రామాలలో పర్యటించి నిఘా



కట్టుదిట్టం చేసుకోవాలని ,ఎన్నిక సమయం కంటే ముందే బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి ఐ జి తో పాటు కర్నూలు రేంజ్ డి ఐ జి ఎస్. సెంథిల్ కుమార్ ఐపిఎస్ గారు, అనంతపురం రేంజ్ డి ఐ జి అమ్మిరెడ్డి ఐపిఎస్, నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్




రెడ్డి ఐపీఎస్, కర్నూలు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ ఐపీఎస్, కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఐపీఎస్, అనంతపురం ఎస్పీ అన్బురాజన్ ఐపీఎస్, సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవరెడ్డి ఐపీఎస్ మరియు నంద్యాల జిల్లా డిఎస్పీలు, సిఐలు ఈ సమావేశం నందు పాల్గొన్నారు.

# సలీం నగర్ టిడిపి కి చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే శిల్పా రవి సమక్షంలో వైఎస్ఆర్ పార్టీలో చేరిక.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 01:
నంద్యాల పట్టణం 35వ వార్డు పరిధిలోని సలీం నగర్ కు చెందిన 20 కుటుంబాలు గురువారం నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సమక్షంలో జే సి ఎస్ కన్వీనర్ ధాల్ మిల్ అమీర్, స్థానిక కౌన్సిలర్ షేక్ బాషిద్,గౌస్ పైలెట్,అదిల్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడం జరిగింది. వీరందరిని ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి హృదయ పూర్వకంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారిని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నంద్యాల పట్టణంలోని సలీం నగర్ ప్రాంతంలో అందరూ ఐకమత్యంగా కలిసిమెలిసి ఉండడం చాలా సంతోషంగా ఉందని. ఈ 5 సంవత్సరాలలో రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి, సుపరిపాలన, అలాగే నంద్యాల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన వీరంతా కలసి వచ్చి వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వైయస్సార్ పార్టీలో చేరిన అందరిని ప్రత్యేకంగా అభినందించారు. సలీం నగర్ ప్రాంతంలో అర్బన్ హెల్త్ సెంటర్, డ్రైన్స్ , సిసి రోడ్లు, కల్వర్టులు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. రానున్న ఎన్నికల్లో సలీం నగర్ వాసులు అందరూ ఏకతాటిపై నిలిచి వైఎస్ఆర్సిపి పార్టీకి అండగా ఉండడం శుభపరిణామన్నారు. నంద్యాలలో తిరిగి వైఎస్ఆర్సిపి జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షఫీవుల్లా, సోహెల్,యూనిస్, అబ్దుల్లా,ఫాజిల్,మున్వర్ అలీఖాన్,నూరుల్లా, గణేష్,సమీర్,సా కైలన్,ఇమ్రాన్,మునల్ అలీ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.



# బయట పేట సామూహిక మరుగుదొడ్ల సమస్యలను పరిష్కరించండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 01:
నంద్యాల పట్టణంలోని 42 వ వార్డులో సామూహిక మరుగుదొడ్లు పని చేయక అక్కడి పేద మహిళలు ఇబ్బందులు పడుతున్న అధికార పార్టీ నాయకులు గానీ అధికారులు గానీ పట్టించుకోవడంలేదని ఈరోజు సిపిఎం పార్టీగా ఇంచార్జ్ కమిషనర్ అయినా అంకిరెడ్డి గారిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు మాట్లాడుతూ బయట పేట మరుగుదొడ్లు మూడు నెలల నుంచి నీళ్లు రాక కొళాయిలు విరిగిపోయి తలుపులు పనిచేయక మహిళలు అనేక రకాల ఇబ్బందులు పడుతుంటే అధికారులు గానీ ఆ వార్డ్ కౌన్సిలర్లు గాని పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అని వారు అన్నారు, కాబట్టి తక్షణమే ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని వారు అన్నారు ,బయట పేట, పెద్ద బండ, చాకలిపేట, తెలుగు పేట నుండి 500 కుటుంబాలు యొక్క మరుగుదొడ్లను ఉపయోగించుకుంటున్నాయని వారు అన్నారు పనిచేయక మహిళలు బహిరంగ ప్రదేశాలలో కూర్చోవాల్సి వస్తుందని వారు అన్నారు ,కాబట్టి తక్షణమే బయట పెట్ట మరుగుదొడ్లను రిపేరు చేయించి మా యొక్క మహిళల మానాలను కాపాడాలని వారు అన్నారు ,ఈ యొక్క సమస్య పరిష్కారం కాకపోతే మున్సిపల్ ఆఫీస్ ముందు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు అక్కడే కూర్చుంటామని వారన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు శివ ,మహిళా నాయకురాలు భాను ,విజయ ,తిరుపాలమ్మ ,వెంకటరంగమ్మ ,నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నేటితో ముగుస్తున్న మహానంది దేవస్థానం పాలక మండలి.

ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 01:
మహానంది దేవస్థానం పాలక మండలి లో వారు తీసుకున్న నిర్ణయాలు ఎన్ని – అమలు చేసినవి ఎన్ని– శ్వేత పత్రం విడుదల చేయాలని పలువురు భక్తులు కోరుతున్నారు. ఆలయ పునర్నిమానం, ప్రారంభోత్సవాలు, కుంభాభిషేక కార్యక్రమాలు నిర్వహించడానికి ఉత్తరాయన పుణ్యకాలం శ్రేష్టమని శాస్త్రం చెప్తుంది .శ్రీ మహానంది దేవస్థానం పాలకమండలి మరియు కార్య నిర్వహణ అధికారి గత కొన్ని నెలల ముందు శ్రీ మహానంది క్షేత్రానికి ఈ మహా కుంభాభిషేక కృతువును చేయాలని నిర్ణయించారు.కానీ దేవస్థానం పాలకమండలి అధికారి గడువు ముగిస్తుండడంతో ఈ కార్యక్రమం జరుగుతుందో లేదో అని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . దీనిపై అధికారులు చేస్తారా (లేక) మౌనం పాటిస్తార అనే విషయం ఆ శివయ్య కే ఎరుక.

# నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాకరవాడ చిన్న వెంకటస్వామి

నందికొట్కూరు ఫిబ్రవరి 1
శ్రీశైల మల్లికార్జున భ్రమరాంబిక దర్శనార్థం గురువారం శ్రీశైల పుణ్యక్షేత్రానికి వచ్చిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను నందికొట్కూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మహేష్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాల గురించి నారా లోకేష్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో బూత్ లెవెల్ నుంచి కార్యకర్తలను సంసిద్ధంగా ఉంచాలని త్వరలో జరగబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేయడానికి కృషి చేయాలని ఆయన సూచించినట్లు వెంకటస్వామి అన్నారు



# మహానందిలో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పూజలు.

ఆంధ్ర ప్రగతి మహానంది, ఫిబ్రవరి 01:
మహానంది పుణ్యక్షేత్రంలో గురువారం పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కుటుంబ సభ్యులతో పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి,ఏఈఓ మధు స్వాగతం పలికారు.శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారికి అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు.పూజల అనంతరం ఈవో స్వామి వారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆంజనేయపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు.

ఆంధ్ర ప్రగతి మహానంది, ఫిబ్రవరి 01:
మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయపురం చెక్ పోస్ట్ వద్ద మహానంది పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు.గురువారం మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ ఆద్వర్యంలో ఏఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది వాహనాలను తనిఖీలు నిర్వహించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వాహనాలలో డబ్బు, మద్యం అక్రమ



రవాణా జరగకుండా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని పూర్తి స్థాయిలో తనిఖీలు చేస్తున్నారు. వాహనాల్లో అక్రమంగా ఏవైనా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు. అంతేకాక ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సులు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.ఈ వాహనాల తనిఖీల్లో మహానంది ఏఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది ప్రసాద్, నూర్ బాషా,మాభువలి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకేఎంఎస్ పదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.




ఆంధ్రప్రగతి నంద్యాల ఫిబ్రవరి01:
అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ పదవ రాష్ట్ర మహాసభలు మూడు నాలుగు తేదీలలో గుంటూరు జిల్లా గురజాలలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ తెలిపారు రాష్ట్ర మహాసభల గోడపత్రికలను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని అలాగే స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ఆధారంగా రైతులకు కనీస మద్దతు ధర నిర్ణయిస్తామని గత ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేశారని అయితే అధికారంలోకి వచ్చాక హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. దేశవ్యాప్తంగా వ్యవసాయం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని బడా కార్పొరేట్లకు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్కరించడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని విమర్శించారు. ప్రభుత్వ అవలంబిస్తున్న రైతు రైతు కూలీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించడం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు మహాసభలలో అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు అల్లా బకాష్ష్ ఎం సోమన్న వెంకటేశ్వర్లు కాసిం రమణ యాకోబు అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో వాహనచోదకులకు వైద్య పరీక్షలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 01:
రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఈరోజు జిల్లా రవాణా శాఖ అధికారి వారి కార్యాలయంలో వివిధ వాహన చోదకులకు వైద్య పరీక్షలు.ఇందులో భాగంగా బిపి, షుగర్ కంటిచూపు ,ఈసీజీ పరీక్షలు నిర్వహించడం అయినది .ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత, రోడ్డు నియమాలపై అవగాహన కల్పించడం జరిగింది. మరియు కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన గుడ్ సమ్మరిటన్ పథకం పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా లోని విద్యాసంస్థల వాహన డ్రైవర్లకు వైద్య పరీక్షలు స్థానిక శాంతిరాం వైద్య కళాశాల వారి వైద్య బృందం సహకారంతో నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి జి.వి .శివారెడ్డి మరియు



ఎం వి ఐ లు జి శ్రీకాంత్ జి టి నాయుడు రవిశంకర్ నాయక్, ఏ ఎం వి ఐ జి సుబ్బయ్య, కార్యాలయం ఏవో కురుమూర్తి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఓట ఆన్ అకౌంట్ బడ్జెట్లో గొప్పగా ఉందని చెప్పిన బడ్జెట్ అంతా డొల్లగా ఉంది.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 01:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ 47 లక్షల 66 వేల కోట్ల బడ్జెట్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామ ప్రవేశపెట్టింది. అందులో 30 లక్షల కోట్లు మాత్రమే ఆదాయం ఉంది అని చెప్పారు. అంటే మిగతాదంతా అప్పుగా చేస్తున్నామని చెప్పకనే చెప్పారు. బడ్జెట్లో 20% వడ్డీలకే పోయే పరిస్థితి ఉంది అని వారన్నారు .పది సంవత్సరాల కాలంలో పేదరికం తగ్గించామని 25 కోట్ల మంది పేదల నుండి తగ్గించామని బడ్జెట్లో అబద్దాలు చెప్పిన మంత్రి మరోవైపు 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్ అందిస్తున్నామని అంటే 80 కోట్ల మంది పేదలు ఈ దేశంలో ఉన్నారని చెప్పకనే చెప్పారు. రైతు భరోసా 6000 రూపాయలు ఏ మూలకు సరిపోదు .ఈ బడ్జెట్ లో నైనా పెంచుతారని ఆశించిన రైతాంగానికి నిరాశే ఎదురయింది. నాలుగు కోట్ల మందికి బీమా సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పిన కేంద్రమంత్రి ఈ భీమా, భీమా సంస్థలకే ఉపయోగపడుతుంది తప్ప రైతులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. మధ్యతరగతి ఉద్యోగస్తులకు గతంలో ఉన్నటువంటి పద్ధతులను టాక్స్ మినహాయింపులు ఉన్నాయి తప్ప ఏమాత్రం పెంచలేదు. రెండు కోట్ల ఉద్యోగాల మాట మర్చిపోయి దేశంలో పది శాతం పైగా నిరుద్యోగులు ఉన్నారని లెక్కలు చెబుతున్న లేదా 14 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీలు ఉన్న ఉద్యోగాల భక్తి గానీ కొత్త ఉద్యోగుల మాటే గాని ఈ బడ్జెట్లో ప్రస్తావన లేదు. నిరుద్యోగులకు తీవ్రంగా నిరాశ కల్పించిన బడ్జెట్ ఇది .

గత బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు తగ్గించి అవేనిధులు మళ్లీ ఈ బడ్జెట్లో కేటాయించడం ద్వారా గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీల నోట్లో మట్టి కొట్టారు. కొత్త రైల్ల పేరుతో వందేభారత్ లాంటి రైల్లలో ప్రస్తుతం ఉన్నటువంటి రైల్ల చార్జీలలో మూడింతలు నాలుగింతలు చార్జీలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజల పైన రైల్వే చార్జీలు పెను భారం మోపాయి. బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో 100% పైగా పెట్రోలు డీజీలు వంటగ్యాస్ పెంచి కనీసం చివరి బడ్జెట్లో నైనా వీటి ధరలు తగ్గిస్తారని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురయింది. జిఎస్టి వసూళ్లు లక్ష 80 వేల కోట్లు ప్రతినెల కేంద్ర ప్రభుత్వానికి వస్తున్నా, సామాన్యులు వాడేటువంటి వస్తువుల పైన జిఎస్టి స్లాబుల శాతం తగ్గించక వారిపైన భారాలు అలాగే ఉంచడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. జీఎస్టీ వసూలు పెరిగిన రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వక రాష్ట్రాలకు మొండి చేయి చూపుతున్నారు. దేశంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి సాధించామని గొప్పగా చెబుతున్న, మరి ఆంధ్రప్రదేశ్ సంగతి గురించి మరిచారు. ప్రత్యేక హెూదా కావచ్చు, లోటు బడ్జెట్ నిధులు కావచ్చు, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు కావచ్చు రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు కావచ్చు వీటన్నిటికీ తీవ్రంగా




అన్యాయం జరుగుతున్న అన్ని ప్రాంతాలకు అభివృద్ధి చేశామని గొప్పగా చెప్పుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. కోటి ఇళ్ళకు 300యూనిట్లు ఉచిత విద్యుత్ అని గొప్పగా చెబుతున్న ఇది సోలార్ ప్రతి ఇంటిపైన ఆ ఇంటి యజమాని ఖర్చుపెట్టి వేసుకొని విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటారు తప్ప కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఇచ్చింది ఏమీ లేదు .జన్ దన్ ఖాతాలకు గతంలో మోడీ చెప్పినట్లు 15 లక్షల ఖాతాలో వేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ మాట మరిచి జన్ దన్ ఖాతాదారులకు రుణాలు ఇస్తామని చెప్తున్నారు. ఇది కార్పొరేట్ లకు అనుకూలమైన బడ్జెట్, పేదల పైన భారాలుమోపే బడ్జెట్ అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు

## నాయకులనందరిని చూసారు...

# నన్ను ఆశీర్వదించండి.. అభివృద్ధిచేసి చూపెడతా.

**-నేటి నుంచి ప్రజల్లోకి బిజెపి. -ఎన్నికల శంకారావాన్ని పూరించనున్న “అభిరుచి మధు”.**

**-నంద్యాల పార్లమెంట్ ఎన్నికల కార్యాలయంగా మార్పు. -నంద్యాల నియోజకవర్గ బిజెపి కన్వీనర్ అభిరుచి మధు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 01:


నంద్యాలలో ఎన్నికల వేడి మొదలైంది.ప్రధాన పార్టీలు టికెట్ల టెన్షన్ లో పడ్డారు.చాపకిందనిరులా బిజెపి ఓటర్లను ఆకర్షిస్తుంది.అధిష్టానం బిజెపి కన్వీనర్ల ను ప్రజల్లోకి వెళ్లాలని ఆదేశాలు ఇచ్చారు.రాజకీయాల్లో ఎందరో నేతలను చూసారు,ఎలాంటి అభివృద్ధి చేసారో అందరికీ తెలుసు,ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు కోరుతున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఎన్నికల కార్యాలయాలు వర్చువల్గా ప్రారంభించారు.నంద్యాల పార్లమెంట్ కార్యాలయాన్ని ఎన్నికల కార్యాలయంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు.రేపటి నుంచి దగ్గపాటి పురంధేశ్వరి ఆదేశాల మేరకు ఎన్నికల శంఖారావం మోగించనున్నారు.ప్రజల



ఆశీర్వాదాలు కోసం ఇంటింటికీ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న పథకాలను వివరించనున్నారు. బిజెపి అభ్యర్థులు విజయం సాధిస్తే కేంద్ర నిధులతో అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు.నంద్యాలలో బిజెపి కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగింది.నంద్యాల బిజెపి లో అభిరుచి మదు లాంటి గట్టి నాయకుడు దొరకడంతో పట్టణ,గ్రామీణ ప్రాంత వాసుల్లో పార్టీని గెలిపించుకోవాలనే కసి పెరిగింది.రేపటి నుంచి భారీ



స్థాయిలో బిజెపి ప్రజల ముందుకు రానుంది.నాయకులకు,అధికారులకు ఎన్నికల రుచి ఎలావుంటుందో అభిరుచి మదు చూపించనున్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో మాజీ కౌన్సిలర్ మేడా మురళీధర్,కసెట్టీ చంద్రశేఖర్,ఇంటి ఆదినారాయణ,గంగాధర్,స్వాతి,నగేష్,బాలముని,సాం ు తదితరులు పాల్గొన్నారు.




# గ్రామీణ వైద్యుల రాష్ట్ర మహాసభ పోస్టర్లు విడుదల.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 01:

ఫిబ్రవరి 4న విజయవాడలో జరిగే గ్రామీణ వైద్యుల మహాసభ పోస్టర్లు విడుదల చేసిన గ్రామీణ వైద్యుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రొక్కం నాగేశ్వర రెడ్డి.

రాష్ట్రంలోని వివిధ గ్రామీణ వైద్యుల సంఘాల సమాఖ్య (ఫెడరేషన్) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4న విజయవాడ అనుమోలు గార్డెన్స్ (తాడిగడప, విజయవాడ) లో జరిగే గ్రామీణ వైద్యులమహాసభ కు వేలాదిగా తరలి రావాలని గ్రామీణ వైద్యుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రొక్కం నాగేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు.నంద్యాలలో స్థానిక ఆర్ఎంపీ యూనియన్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఫిబ్రవరి 4న విజయవాడలో జరిగే గ్రామీణ వైద్యుల సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గ్రామీణ వైద్యుల సంఘాలను ఐక్యత పరిచి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్ని స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ద్వారా స్వచ్ఛందంగా ప్రజలకు సేవాలందించడములో, ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో గ్రామీణ వైద్యులు ముందుటారని, గ్రామీణ వైద్యుల సేవా కార్యక్రమాలను, వారి ఆవశ్యకతను అన్ని రాజకీయ పార్టీల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అలాగే ఫిబ్రవరి 4 ప్రపంచ కాన్సర్ దినోత్సవం సందర్భంగా ఈ సభ ద్వారా క్యాన్సర్ పై గ్రామీణ వైద్యులను చైతన్యపరిచి, గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్క పౌరుడిని క్యాన్సర్ నుండి కాపాడే విధంగా గ్రామీణ వైద్యులకు అవగాహన కల్పించేలా సభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాధా కృష్ణయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దస్తగిరి, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. సురేష్ బాబు,గౌరవాధ్యక్షులు రమేష్ రావు, కార్యనిర్వాహక కార్యదర్శి నాగేశ్వరరావు,ప్రచార కార్యదర్శి యాకుబ్ ఉపధ్యక్షులు బాలుడు, , జిల్లా నాయకులు,మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న ఎంపీడీఓకు సన్మానం

చాగలమర్రి: ఫిబ్రవరి 1:

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనంతపురం జిల్లాకు బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో మహబూబ్దౌలా ను గురువారం ఎంపిపి వీరభద్రుడు, అధికారులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజల సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. మండల ప్రజలు, అధికారుల సహకారం ఎప్పటికీ మరువలేనని చెప్పారు.అలాగే గ్రూప్ 4 పరీక్షలలో ప్రతిభ కనబరచి ఆళ్ళగడ్డ తహసిల్దార్ కార్యాలయం కు జూనియర్ సహాయకులుగా నియమింపబడ్డ శెట్టివీడు పంచాయతీ కార్యదర్శి స్వప్న ను కూడా సన్మానించారు.కార్యక్రమం లో తోడేండ్లపల్లి సర్పంచ్ గోవిందయ్య,సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్, ఏఓ భరణి కుమారి,పంచాయతీ కార్యదర్శులు దస్తగిరి,వెంకటేశ్వర్లు,సబియా,రాజశేఖర్,దాసు,స్వర్ణకుమార్, సచివాలయ కార్యదర్శులు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఓంకారేశ్వరుడి ఆదాయానికి

# అటవీ శాఖ నిబంధనలతో గండి.

**- అటవీ శాఖ సిబ్బంది మామూళ్లు ఆగేనా? - టెండర్ దారులకు దేవదాయ శాఖ రక్షణ ఎక్కడ?**

**- ఆదాయం సరే మా బాగోగులు చూడవయ్యా ఓంకారేశ్వరా...!**

ఆంధ్ర ప్రగతి బండిఆత్మకూరు ఫిబ్రవరి 01:

బండిఆత్మకూరు మండలం ఓంకారం పుణ్యక్షేత్రంలో గురువారం జరిగిన వివిధ విభాగాల వేలాలు వాయిదా పడ్డాయి. ఓంకారం ఆలయంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ విశ్వనాథ రెడ్డి, ఈఓ నాగప్రసాద్ ఆధ్వర్యంలో పాదరక్షలు భద్రపరచుకునేందుకు, టెంకాయల విక్రయానికి, కూల్ డ్రింక్ షాప్ ల నిర్వహణకు, ఐస్ క్రీమ్ బండ్ల ఏర్పాటుకు టెండర్లు నిర్వహించారు. అయితే గతంలో వచ్చిన ఆదాయం కంటే అధికంగా ఆదాయం రావాలన్న ఉద్దేశంతో ఆలయ అధికారులు టెండర్ల ధరలను నిర్ణయించడంతో పాటు టెండరు దారులకు సరైన భద్రత కల్పించకపోవడంపై వేలం పాటలకు ముందుకు రాలేదు. ఇప్పటికే నష్టపోయిన టెండర్ దారులు వేలం పాటలో ముందుకు రాకపోవడంతో ఓంకారేశ్వర స్వామి ఆదాయానికి గండి పడినట్లు అయింది. ఆదాయం కోసం ఆలయ అధికారులు చూస్తున్నారే తప్పా లక్షలు వెచ్చించి వేలం పాటల్లో దక్కించుకున్న మాకు సంవత్సరం పొడవునా ఎక్కడ దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలో అన్న దిశానిర్దేశం చేయకపోవడం బాధాకరం . ఒకవైపు వేలం పాటల్లో లక్షలాది రూపాయలు దేవస్థానానికి చెల్లించుకుందాం అంటే అటవీశాఖ అధికారులతో వేలకు వేలు అనధికారికంగా అందిస్తూ మా ఆస్తులను సైతం పణంగా పెట్టి వ్యాపారాలు చేసుకుంటున్న మాకు దేవస్థానం వైపు నుండి మాకు ఎలాంటి అండదండలు లేవు. దీంతో మేము వేలం పాటలో పాల్గొనాలంటే దేవస్థానం వారి అభద్రత, అటవీశాఖ అధికారుల వేధింపులు మా పాలిట శాపంగా మారాయి. ఇప్పటికైనా లక్షల్లో వెచ్చించి వేలం పాటల్లో పాల్గొనే మాకు ఆలయ అధికారులు దుకాణాలు ఎక్కడ నిర్వహించుకోవాలో తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వేలం పాటల్లో పోటీగా పాల్గొని మా పొట్ట కూటి కోసం జీవనోపాధి పొందుతున్నామని, అయితే లేనిపోని నిబంధనలతో మాకు జీవనం కష్టతరంగా మారుతుందని టెండరు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దేవస్థానం అధికారులు దుకాణాలు నిర్వహించుకోవడానికి అనువైన స్థలాలు కేటాయించాలని, అటవీశాఖ అధికారుల వేధింపులు, అక్రమ వసూళ్ల నుండి మమ్మల్ని కాపాడితే వేలం పాటల్లో పాల్గొంటాం, లేకపోతే మూకుమ్మడిగా వేలం పాటలను బహిష్కరిస్తామని



స్థానికులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. గత కొన్నేళ్లుగా వేలం పాటలో లక్షలు చెల్లించినా దేవస్థానం అధికారులు సరైన రక్షణ కల్పించకపోవడం, అటవీ శాఖ అధికారులకు నెలకు రూ. 2000 నుంచి రూ 5 వేల రూపాయల వరకు మామూలు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. అనధికారికంగా వసూలు చేస్తున్న మామూళ్లకు అధికారికంగా ఎలాంటి రసీదులను వ్యాపారులకు ఇవ్వకపోవడం విమర్శలకు దారితీస్తుంది. ఆలయ పరిధిలో ఇప్పటివరకు చిరు వ్యాపారులు నిర్వహించుకుంటున్న దుకాణాలపై వివిధ నిబంధనల పేరుతో అటవీ శాఖ సిబ్బంది సుమారు 20 నుంచి 30 మందితో వసూలు చేసిన లక్షలాది రూపాయలు ఎవరి ఖాతాల్లో జమ చేశారు...? ఉన్నతాధికారుల ఆదేశాలతోనే వసూలు చేశారా...? లేకపోతే స్థానిక అటవీ సిబ్బంది జేబులు నింపుకున్నారా అన్నది తేల్చాల్సిన అవసరం జిల్లా అటవీ శాఖ అధికారులపై ఉంది.

రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ స్పందించి ఓంకారం దేవస్థానం పరిధి ఎంత..? ఆలయానికి చెందిన భూములు ఎంత ఉన్నాయి? ఆలయ పరిధిలో విస్తీర్ణం ఎంత..? అన్న అంశాలపై విచారణ చేయాల్సిన అవసరం ఉందని టెండర్ దారులతోపాటు పాటు సమీప గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎక్కడ చూసినా అటవీశాఖ అధికారుల పెత్తనమే తప్పా దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఓంకారేశ్వర స్వామి ఆలయ భూముల పరిధి ఎంత వరకు అన్నది ఓంకారేశ్వర స్వామికే తెలియాల్సి ఉంది.

# న్యూక్లియస్ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు.







ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 01:
నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ నందు గల న్యూక్లియర్ జూనియర్ కళాశాల వార్షిక దినోత్సవాన్ని డి వై ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మురళీధర్ రెడ్డి ప్రారంభ ఉపన్యాసం ఇచ్చారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదవాలని మంచి మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. జె.ఈ.ఈ అడ్వాన్స్ 2023 లో యం. సతీశ్వరయాదవ్ ఐఐటి హైదరాబాద్ లో ,ఎ. గాయత్రి కర్నూలు ఐఐటి లో, మరియ నీట్ 2023 లో కె. శృతి ఎస్విఐఎంఎస్ తిరుపతి లో ఎం.బి.బి.ఎస్ సాధించారు. అని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఫలితాలలో జిల్లాలోని అత్యుత్తమ మార్కులు సాధించినటువంటి ఎంపీసీ విద్యార్థిలు టి .నాగ శ్వేత 464/470, వి.దీపిక 464/470, ఎస్ సాయి మణి భవ్య 464/470, సీఈసీ లో ఎన్ .హీనా అనే విద్యార్థిని 500 మార్కులకు గాను 479 మార్కులు, బైపిసి విభాగము నందు 440 మార్కులకు గాను 425 మార్కులు సాధించిన ఎస్ ఇమ్రాణ లను మరియు మిగతా టాపర్స్ ని అభినందించారు.కళాశాల డైరెక్టర్ ఎన్.వి. వాసుదేవ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాలకు మంచి ఫలితాలు వచ్చేలా కృషిచేసిన బోధన మరియు బోధ నేతల సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి .శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ వార్షికోత్సవ వేడుక నిర్వహణ చాలా మంచి సంప్రదాయమని ఇలాంటి వేడుకలు విద్యార్థుల మధ్య మంచి ఆరోగ్యకరమైన బాంధవ్యాలు ఏర్పరచుకుంటారని ఈ కార్యక్రమాల కోసం విద్యార్థులు ఎలా కష్టపడ్డారు అలాగే జాతీయ స్థాయి పరీక్షల కోసం కష్టపడి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే విద్యా సంవత్సరంలో గత ఫలితాల కంటే అత్యధిక స్థాయిలో ఫలితాలు ఉంటాయని విద్యార్థులు కూడా చక్కటి ప్రణాళికతో కష్టపడుతున్నారని విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రముఖ తెలుగు కవి, కవి చక్ర బిరుదాంకితుడు , శ్రీ కొప్పుల ప్రసాద్ నూతన పుస్తకం, శూన్యపు మనసులో చిగుళ్ళు ను ఆవిష్కరించి ప్రసాద్ ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాల సంబరాలు, అంబరాన్ని అంటాయి.









# మాగుంట మళ్లీ సైకిల్ ఎక్కుతారా..?



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 01:
ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి రాజకీయ నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. ఆయనకు ఒంగోలు పార్లమెంటు టిక్కెట్ ఇచ్చే విషయంలో వైసీపీ అధినాయకత్వం మల్లగుల్లాలు పడుతుంది.ఆయనకు ఎంపీ టిక్కెట్ ఇవ్వాలంటూ మాజీ మంత్రి, జగన్ బంధువు బాలినేని శ్రీనివాసరెడ్డి కొంత వత్తిడి తెచ్చారు. అయినా అధిష్టానం మాత్రం దిగిరావడం లేదన్న సమాచారంతో మాగుంట అభిమానులు నిరాశలోకి వెళ్లిపోయారు. బాలినేని కూడా హ్యాండ్సప్ అనేశారు. తాను చేయగలిగినదంతా చేశానని, ఇక హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తనకు అభ్యంతరం లేదని బాలినేని చెప్పారంటే మాగుంటకు టిక్కెట్ డౌటే.

మంచిపేరున్నా...మాగుంట కుటుంబానికి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలో మంచి పేరుంది. ఆయన సోదరుడు మాగుంట సుబ్బరామిరెడ్డి హయాం నుంచి ఈ నియోజకవర్గంలో వారికంటూ సొంత ఓటు బ్యాంకు కూడా ఏర్పడింది. అడిగిన వారికి లేదన్నట్లుగా.. అలాగే సేవా కార్యక్రమాల్లో ముందుండటం వంటి వాటితో మాగుంట ఫ్యామిలీకి ప్రజల్లో ఇప్పటికీ చెదరని ఆదరణ ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని రెడ్డి సామాజికవర్గంతో పాటు ఎస్.సి, ఎస్టీ, మైనారిటీలు కూడా మాగుంట నాయకత్వానికి అనుకూలంగానే ఉంటాయని ఎన్నికల ఫలితాలే చెబుతున్నాయి. అందుకు వేరే ఉదాహరణలు చెప్పాల్సిన పనిలేదు. మూడు దశబ్దాల నుంచి...దాదాపు మూడు దశాబ్దాలుగా ఆ కుటుంబానికి, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంతో అనుబంధం ఉంది. మాగుంట సుబ్బరామిరెడ్డిని మావోయిస్టులు చనిపోయిన తర్వాత ఆయన సోదరుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి రాజకీయాల్లోకి వచ్చారు. సుబ్బరామిరెడ్డి భార్య పార్వతమ్మ వచ్చినా ఆమె ఎక్కువ కాలం నిలదొక్కుకోలేకపోయారు. మాగుంట శ్రీనివాసులురెడ్డి ఇప్పటికి మూడు దఫాలుగా ఒంగోలు ఎంపీగా ఎన్నికయ్యారు. 2004, 2009,2019 ఎన్నికల్లో ఆయన పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. తొలి రెండుదఫాలు కాంగ్రెస్ నుంచి తర్వాత వైసీపీ నుంచి ఆయన ఎన్నిక కాగలిగారు. 2014లో ఆయన టీడీపీలో చేరి పోటీ చేసినా గెలవలేకపోయారు. అంటే ఇక్కడ టీడీపీ ఎఫెక్ట్ మాగుంట కుటుంబంపై పడిందనే భావించారు. తర్వాత చంద్రబాబు ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. ఈసారి తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డిని ఎన్నికల బరిలో దించాలని ఆయన భావించారు. లిక్కర్ స్కామ్ ఆరోపణలతో....కానీ ఇప్పుడు వైసీపీ అధినాయకత్వం టిక్కెట్ ఇవ్వకపోవడానికి కూడా ప్రధాన కారణం ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఈ కుటుంబం ఆరోపణలు ఎదుర్కొనడమే. మాగుంట ఫ్యామిలీది తొలి నుంచి లిక్కర్ వ్యాపారమే. అయితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు రాఘవరెడ్డి జైలులో ఉండి బెయిల్ పై వచ్చారు. మాగుంటకు ఈసారి టిక్కెట్ ఇవ్వకూడదన్న నిర్ణయానికి వచ్చింది అదీ ఒక కారణమని వైసీపీ నేతలు చెబుతున్నారు. కానీ కేసులున్నంత మాత్రాన టిక్కెట్లు ఇవ్వకపోతే ఏ నేతపైన కేసులు లేవన్న ప్రశ్న సహజంగానే వస్తుంది. అయినా వైవీ సుబ్బారెడ్డి పట్టుబట్టడంతో మాగుంటకు టిక్కెట్ ను నిరాకరిస్తున్నారన్న వాదన కూడా వినిపిస్తుంది. అయితే టీడీపీలోకి వెళ్లి పోటీ చేసినా గెలుస్తారన్న నమ్మకం ఉందా? లేదా? అన్న ఆలోచనలో మాగుంట కుటుంబం ఉందని తెలిసింది. అయితే ఈసారి జనసేన పొత్తు ఉండటంతో కొంత ఫలితం సానుకూలంగా ఉంటుందన్న అంచనాలు కూడా ఉన్నాయి. గెలిస్తే మాత్రం రెండున్నర దశాబ్దాల తర్వాత టీడీపీ ఇక్కడ విజయం సాధించినట్లే. మరి వైసీపీ టిక్కెట్ నిరాకరిస్తే.. మాగుంట టీడీపీలోకి వెళతారా? లేక మౌనంగా ఉంటారా? అన్నది చూడాల్సి ఉంది

# బీసీల ప్రగతి టిడిపి తోనే సాధ్యం

## -మాజీ మంత్రి అఖిలప్రియ



చాగలమర్రి ఫిబ్రవరి 1
బీసీల ప్రగతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని మాజీ మంత్రి అఖిలప్రియ అన్నారు. గురువారం చాగలమర్రిలోని కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో జిల్లా బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందన్నారు. బీసీల కోసం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన 30కు పైగా పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసిందని ఆమె విమర్శించారు. స్కాలర్షిప్లు ఎన్టీఆర్ విదేశీ విద్య ఆదరణ బీసీ కార్పొరేషన్ చంద్రన్న పెళ్లి కానుక చంద్రన్న బీమా తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లాంటి ఎన్నో పథకాలను జగన్ మోహన్ రెడ్డి రద్దు చేశార ని అన్నారు. 75 మందికి పైగా బీసీ నాయకులు ఈ ప్రభుత్వ అక్రమాలను ఎదిరించినందుకు హత్య చేయబడ్డారని మరి ఎంతోమంది దాడులకు గుర య్యారని ఆరోపించారు. బీసీల అభ్యున్నతి కోసం అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, ఇప్పటి చంద్రబాబు నాయుడు లు ఎంతో కృషి చేశారన్నారు. ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి బీసీలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. బీసీల కోసం సరైన ఆర్థిక ప్రణాళికలు లేకుండా నియంత పాలనలో బీసీల పై దాడులు చేయించి ఆర్థికంగా, మానసికంగా దెబ్బతీశారని విమర్శించారు. బీసీలకు తిరిగి పూర్వ వైభవం రావాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు మల్లికార్జున, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, శ్రీరాములు, టిడిపి సెల్ ప్రధాన కార్యదర్శి నడిపి భూషణ, యాదవ సాధికార కన్వీనర్ గుర్రప్ప, అనీఫ్ వివిధ గ్రామాల బీసీ సంఘం నాయకులు తదితఇతరులు పాల్గొన్నారు.

# మరో ఉద్యమానికి దోహదపడుతున్న ప్రభుత్వం.... ఎస్టియు

చాగలమర్రి: ఫిబ్రవరి 1: -అప్రెంటిస్ విధానాన్ని పునః ప్రవేశం చేసి ప్రభుత్వం మరో ఉద్యమానికి తెరలేపుతున్నదని ఎస్ టి యు మండల అధ్యక్షుడు మస్తాన్ భాష తెలిపారు. గురువారం స్థానిక ఎస్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1994 డిఎస్సీ నుండి 2008 వరకు టీచర్లకు 2 ఏళ్ళ అప్రెంటిషిప్ పై నియామకాలు జరిగాయన్నారు. 2012 డిఎస్సీ నుండి టీచర్లకు ఈ విధానాన్ని ఎత్తివేసి రెగ్యులర్ స్కేల్ పై నియామకాలు జరుగాయన్నారు.రద్దైన అప్రెంటీస్ విధానాన్ని ప్రస్తుత జరపబోయే 2024 డిఎస్సీ టీచర్లకు రెండేళ్ళ అప్రెంటిస్ పై నియామకాలు జరుపుతామంటున్నారని ఇది చాలా అన్యాయం అన్నారు .ఒకే పని, ఒకే పోస్టు , ఒకేపని గంటలకు వేతనములలో తేడా చూపటం అన్యాయమన్నారు. అప్రెంటీస్ పేరుతో శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో ఎస్ టి యు కార్యదర్శి సుబ్బారావు,కోశాధికారి మాబు హుస్సేన్,నాయకులు శివశంకర్,సురేషప్ప,అంబటి రాజశేఖర్,నారాయణరెడ్డి,ప్రసాద్,శ్రీనివాసులు,స్వామి రెడ్డి,ప్రసాద్,పుట్టాలయ్య,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి , ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు చేసుకోండి

కర్నూలు, ఫిబ్రవరి, 01 : -
జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులు మరియు ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్రజలకు అందజేయలని,అంగన్వాడి నుండి అంద వలసిన సౌకర్యాలు గర్భిణీలకు , పాలిచ్చే తల్లులకు , పిల్లలకు అందే చర్యలు, పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించినారు.గురువారం సాయంకాలం వివిధ ప్రభుత్వ పథకాల అమలు పై అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జగనన్న అరోగ్య సురక్ష మొదటి విడత పూర్తి అయ్యిందని సదరు క్యాంపులలో నెట్వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేయబడ్డ వారిని సంబంధిత ఆసుపత్రులకు తీసుకెళ్లి వారికి వైద్య చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంటి కాట్రాక్ట్ సర్జరీలకు సంబంధించి అన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంటి అద్దాలు కూడా అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. . జగన న్న ఆరోగ్య సురక్ష రెండవ విడత క్యాంపులు 7 రో జుల ముందు ఒకసారి, 3 రోజుల ముందు ఒకసా రి గ్రామ వాలంటీర్ల, వార్డు వాలంటీర్ల చేత విస్తృత ప్రచారం జరిగేలా ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రట. రీలు చర్యలు తీసుకోవాలన్నారు.ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ మరియు ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ కూడా వెంటనే చేయించాలని ఆదేశించినారు.ఫిబ్రవరి 9న జరిగే డి వార్మింగ్ డే ( నులిపురుగుల నివారణ దినం ) కొరకు అంగన్వాడీ కేంద్రాలు మరియు ఇంటర్మీడియట్ కాలేజ్ వరకు అందరికీ ఆల్బెండజోల్ మందులు సరఫరా చర్యలు చేపట్టాలని ఆదేశించినారు. అంగన్వాడి సిబ్బంది ద్వారా గర్భిణులకు , పాలిచ్చే తల్లులకు , పిల్లలకు అందవలసిన సౌకర్యాలు టేక్ హెూమ్ రేషన్ , పాలు , గుడ్లు , బియ్యం , నూనె పప్పు దినుసులు అందజేసే ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అన్ని పోలింగ్ స్టేషన్లో మురుగుదొడ్లు , కరెంటు , త్రాగునీరు , సెక్టోరియల్ అధికారులు , పోలీసుల ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇంటర్మీడియట్ వ్రాత పరీక్షలు మార్చి ఒకటో తారీకు నుండి మరియు పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 18వ తారీకు నుండి ప్రారంభం కానుండటం చేత సిబ్బంది , పోలీసు సిబ్బంది , వైర్లెస్ సెట్లు , ఫర్నిచర్ మొదలగు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని , ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకొని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన క్యాంపు కార్యాలయం నుండి,జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య కలెక్టరేట్ కార్యాలయం నుండి పాల్గొన్నారు , జిల్లా స్థాయి అధికారులు వీడియో లింకు ద్వారా పాల్గొన్నారు.

# నంద్యాలలో వైభవంగా



# ఆర్యవైశ్య సంఘం

# ప్రమాణ స్వీకారోత్సవం.

- జిల్లా ప్రథమ అధ్యక్షుడిగా భవనాసి నాగ మహేష్ ప్రమాణస్వీకారం.
- విశిష్ట ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యుడు టిజి వెంకటేష్.
- మాజీ రాజ్యసభ సభ్యుడు టిజి వెంకటేష్ హాట్ కామెంట్స్.
- ప్రపంచంలో సనాతన ధర్మం పాటిస్తూ,తమ ఉనికిని చాటుతుంది వైశ్యులు మాత్రమే.
- ప్రభుత్వం వైశ్య కార్పోరేషన్ కు ఇస్తాం అన్న నిధులు ఇప్పటికైన చెల్లించాలి.
- వైశ్యులను కించపరిచినా... దాడులు చేస్తే ఖబర్దార్.
- ఆర్యవైశ్యులకు సేవ చేసేందుకు ఆర్యవైశ్య మహాసభ -రాజకీయాలకు అతీతంగా ఆర్యవైశ్యులు రాణించాలి.
- ఆర్యవైశ్య భవనాలకు రూ.2 కోట్లు ఇస్తా. -సనాతన ధర్మాన్ని కాపాడుతున్న ఆర్యవైశ్యులు - రాజ్యసభ మాజీ సభ్యులు టిజి వెంకటేష్,





















ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 01:
నంద్యాలలో ఘనంగా జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకారోత్సవం ప్రథమ అధ్యక్షుడిగా భవనాసి నాగమహేష్- గౌరవాధ్యక్షుడిగా ఖండే శ్యాంసుందర్లాల్ నంద్యాల, మేజర్ న్యూస్ బ్యూరో: తెలుగు రాష్ట్రాల్లో ఆర్య వైశ్యులను కించపరిచినా...దాడులకు పాల్పడిన ఖబర్దార్ అని రాజ్యసభ మాజీ సభ్యులు టిజి వెంకటేష్ అన్నారు. పేద ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ సేవ చేసేందుకు ఆర్యవైశ్య మహాసభ పని చేస్తుందన్నారు. ఆర్యవైశ్య మహాసభలో రాజకీయాలకు తావు లేదన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆర్యవైశ్యులు రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలల్లో ఆర్యవైశ్య భవనాలకు రూ.2కోట్లు నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు తమ ఉనికిని కాపాడుకుంటూ సనాతన ధర్మాన్ని కాపాడుతున్నారన్నారు. ప్రభుత్వం వైశ్య కార్పోరేషన్కు ఇస్తామన్న నిధులు ఇప్పటికైనా విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వాలు ఆర్యవైశ్యులను వ్యాపారాలు చేసి పన్నులు కట్టే యంత్రాల్లాచూస్తున్నాయన్నారు. నంద్యాల జిల్లా ప్రథమ నూతన కమిటీ ఆర్యవైశ్య పేదలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. నంద్యాలలో గురువారం నంద్యాల జిల్లా ప్రథమ ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారోత్సవం సౌజన్య కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది. అధ్యక్షుడిగా భవనాసి నాగమహాస్, గౌరవాధ్యక్షుడిగా ఖండే శ్యామసుందర్లాల్, ప్రధాన కార్యదర్శిగా కాల్వ విజయశేఖర్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, వర్కింగ్ ప్రసిడెంట్ పువ్వాడి భాస్కర్, జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షుడుగా బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్తాతో పాటు కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి టిజీ వెంకటేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఆయన పాటు ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్న సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరివీధి ప్రకాష్ రావు, రాష్ట్ర నాయకులు షణ్ముగం, పోతుల సురేష్, జయంతి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. టిజి వెంకటేష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఆర్యవైశ్యులు రాజకీయాల్లో రాణించాలన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారాలు అందించాయన్నారు. ఆర్యవైశ్యులు ఓసిలని చెప్పి రాజ్యాంగపరంగా హక్కులను కల్పించలేదన్నారు. పేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు ఆర్యవైశ్య సంఘాలకు మంచి అవకాశమన్నారు. ఆర్యవైశ్యులు అన్ని పార్టీలలో ఉండాలని, వారి స్థాయిని బట్టి రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వాలు ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా నూతన కమిటీ పేద ఆర్యవైశ్యులకు సేవలు చేయాలని పిలుపునిచ్చారు. రచయిత ఐలయ్య ఆర్య వైశ్యులను కించపరిచేలా పుస్తకం రాశారని, ఆ పుస్తకాన్ని ఉపసంహరించుకొనేవరకు పోరాడామని గుర్తు చేశారు. ఆర్యవైశ్య మహాసభ తెలుగు రాష్ట్రాలల్లో మంచి భవనాలు కట్టి జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ఆర్యవైశ్యులకు సేవలు చేయాలని కోరారు. సత్యానారయణ మాట్లాడుతూ నంద్యాలలో రాజకీయంతో పాటు వ్యాపారవేత్తగా దివంగత భవనాశి శ్రీరామమూర్తికి మంచి పేరు ఉందన్నారు. ఆయన కుమారుడు భవనాశి నాగ మహేష్ రాజకీయంగా, సామాజికంగా సేవలు చేస్తూ ఎదగాలన్నారు. నాగమహేష్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్ష పదవితో తన బాధ్యత పెరిగిందన్నారు. ఆర్య వైశ్య పెద్దలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంబానన్నారు. గౌరవాధ్యక్షులు ఖండే శ్యామసుందర్లాల్ మాట్లాడుతూ ఆర్య వైశ్యులం ఆదే మనందరి బలమన్నారు. ఐకమత్యమే మన బలమని చాటుదామన్నారు. రాజకీయాల్లో భాగస్వామ్యులం అవుదామని పిలుపునిస్తూ, ఆర్యవైశ్యులు ప్రతి ఒక్కరిని గౌరవిద్దామని, ప్రతి ఒక్కరితో గౌరవించబడుదామన్నారు. ఎన్నికలప్పుడు పార్టీలకు ఓటు బ్యాంకుగా మారొద్దని కోరారు. మన ఓటును ఆయుధంగా మలుచుకుందామని, ప్రతి ఎన్నికల్లో వంద శాతం ఓట్లు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు. ఆర్యవైశ్య యువజన సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా ధనుంజయ, సతీష్, వాసవి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలుగా సుప్రజ, శ్రీలక్ష్మి, పాత్రికేయ కమిటీ అధ్యక్షులుగా కంభం సతీష్, సుధాకర్, సుబ్బయ్యలతో పాటు పలువురు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. జిల్లాలోని ఆర్యవైశ్య ప్రముఖులు, నంద్యాల పట్టణ పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.